

కమలాపురంలో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి

ప్రజాశక్తి - కమలాపురం: కమలాపురం రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమన్వయకర్త మీగడ అశోక్ కుమార్‌రెడ్డి కోరారు. శుక్రవారం కమలాపురం రైల్వే అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కడప-గుంతకల్ తిరుమల ఎక్స్‌ప్రెస్ , రాయలసీమ ఎక్స్‌ప్రెస్ , చెన్నై సూపర్ ఎక్స్‌ప్రెస్, జయంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లు కరోనాకు ముందు కమలాపురంలో హాల్టింగ్ ఉండేవన్నారు. కరోనా తర్వాత రైళ్ళన్నీ రద్దు చేశారని చెప్పారు. ప్రస్తుతం తిరుపతి- బళ్లారి ఇంటర్‌సిటీ, నంద్యాల- రేణిగుంట డెమో, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, గుంటూరు ఎక్స్‌ప్రెస్ మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగితే విద్యార్థులకు, వ్యాపారులకు, ఉద్యోగులకు, ఆస్పత్రులకు వెళ్లే రోగులకు, గల్ఫ్ ప్రాంతాలకు వెళ్లే నిరుద్యోగులకు, తీర్థయాత్రలకు వెళ్లే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల శివారెడ్డి, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుధాకర్, శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి, సురేంద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

'గుండ్ల వంక'ను ఆధునికీకరించేనా?

వర్షం పడితే మండల కేంద్రానికి రాకపోకలు బంద్
బ్రిడ్జి లేకపోవడంతో 9 గ్రామాల ప్రజలకు ఇక్కట్లు


లోలెవల్ బ్రిడ్జిపై ప్రవహిస్తున్న నీరు

ప్రజాశక్తి - చాపాడు

మండల కేంద్రానికి సమీపంలోని నక్కలదిన్నె గ్రామానికి వెళ్లే దారిలో గుండ్ల వంకపై ఉన్న బ్రిడ్జి ఎన్నో ఏళ్లుగా ఆధునికీకరణకు నోచుకోవడం లేదు. దీంతో వర్షాకాలంలో ఈ మార్గాన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. అధిక వర్షాలు పడిన సమయంలో నీరు తగ్గుముఖం పట్టే వరకు మండల కేంద్రంతో సంబంధాలు లేకుండా పోతున్నాయి. శాస్త్ర సాంకేతికంగా దేశం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ వర్షాలు వస్తే వంక ఉధృతంగా ప్రవహించడంతో ప్రజలు పాత విధానంలోనే నడవాల్సి వస్తుంది. వర్షం వస్తే కొన్ని రోజులుగా మండల పరిధిలోని కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు గ్రామాలకే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. బుధ, గురువారాలు కురిసిన వర్షాలకు వంక ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రభుత్వాలు మారుతున్నా వాగులు, వంకలపై పురాతన పాత బ్రిడ్జిలే దర్శనమిస్తున్నాయి తప్ప మునకకు ఆస్కారం లేకుండా హైలెవెల్ వంతెనల ఏర్పాటు చేయడం లేదు. వర్షానికి నీట మునిగిన సందర్భంలో ఆర్అండ్‌బి అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదు. మూడు సంవత్సరాల కిందట వారం రోజులపాటు రాకపోకలు నిలిచిపోయిన సందర్భాలున్నాయి. ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి తక్కువ ఎత్తులో ఉండటం వల్ల వంకకు నీరు అధికంగా వచ్చినప్పుడు నీట మునుగుతుంది. ప్రస్తుతం బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిని ఇబ్బందికరంగా మారింది. ఈ మార్గాన రాజావారిపేట, అయ్యవారిపల్లె, తిమ్మాయపల్లె, నక్కలదిన్నె, అనంతపురం, కుచ్చుపాప, రాజుపాలెం, నరహరిపురం, వెదురూరు, రామసుబ్బయ్య కొట్టాల గ్రామాల ప్రజలు ప్రయాణించాల్సి ఉంది. వర్షాకాలంలో ఈ మార్గాన రాకపోకలు నిలిచిపోతే గ్రామస్తులు తాళ్లమాపురం, ప్రొద్దుటూరు మీదుగా చాపాడుకు రావాల్సి ఉంటుంది. మండల పరిధిలోని గుంతచియ్యపాడు గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జి కూడా ప్రమాదపు అంచున ఉంది. మోస్తరు వర్షం వచ్చినా బ్రిడ్జి నీట మునుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాబోయే వర్షాకాలానికైనా బ్రిడ్జిలను గుర్తించి హై లెవెల్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

గుండ్ల వంకపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. వర్షాకాలంలో ప్రస్తుతం ఉన్న నీరు అధికంగా ప్రవహిస్తూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెండు, మూడు రోజులపాటు వరుసగా వర్షాలు పడితే వంక ఉధృతంగా ప్రవహిస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో చాపాడుకు రావాలంటే వర్షాకాలంలో సమస్యగా ఉంటుంది. అధికారులు స్పందించి వంకపై బ్రిడ్జి ఏర్పాటు చేయాలి.

- ఓబులేసు, అనంతపురం, చాపాడు.

వర్షాకాలం వచ్చిందంటే..

ప్రతి ఏడాది వర్షాకాలంలో గుండ్ల వంక మీద ప్రయాణించాలంటే సమస్యగా ఉంటుంది. గతంలో నిర్మించిన లెవెల్ బ్రిడ్జి చిన్నపాటి వర్షానికి నీట మునుగుతుంది. దీంతో ప్రతి ఏడాది వర్షాకాలంలో చాపాడుకు, ప్రొద్దుటూరుకు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉంటుంది. నాలుగు రోజులుగా వరుస వర్షాల వల్ల వంక ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి ఏర్పాటు చేయాలి.

- సి.వి.సుబ్బారెడ్డి, పడమర అనంతపురం, చాపాడు.

ఉల్లి మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

జిల్లాలో పండించిన ఉల్లి పంటను రైతులకు నష్టం వాటిల్లకుండా మార్కెటింగ్ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన చర్యలను చేపడుతోందని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జెసి అదితి సింగ్‌తో కలిసి ప్రభుత్వం చేపడుతున్న ఉల్లి పంట కొనుగోలుకు సంబంధించి జిల్లాలోని ఉల్లి ట్రేడర్లతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రస్తుత రైతుల పరిస్థితి దృష్ట్యా ఉల్లి కొనుగోలుపై వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న రైతుల నుండ ధిక లాభాలను ఆశించారాదని పేర్కొన్నారు. వారికి ఆర్థికంగా అండగా ఉండాలే తప్ప అధిక డిమాండ్ చేయకూడదని ఆదేశించారు. రైతులు, వ్యాపారస్తులు ప్రభుత్వంతో సమన్వయంగా మార్కెటింగ్ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఉల్లి నిల్వకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని మార్క్ ఫెడ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో రైతులు పండించిన ఉల్లి పంటను మార్కెటింగ్ చేయడంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ఎలాంటి చర్యలను అవలంభిస్తే అనుకూలంగా ఉంటుందనే అంశంపై చర్చించారు. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఇంకా ఉల్లి పంట కోతకు సిద్ధంగా ఉందని, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపత్యంలో పంట దిగుబడిని ఎలా సంరక్షించుకోవాలి, ఒక్కసారిగా అధిక పంట యార్డులకు చేరితే దాన్ని ఎలా మార్కెటింగ్ చేయాలనే అంశాలను రైతులు, ట్రేడర్లతో చర్చించి ఉల్లి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, నాణ్యతను పరిగణలోకి తీసుకుని కొనుగోలు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు, జిల్లా మార్క్ ఫెడ్ అధికారి పరిమళ జ్యోతి, మార్కెటింగ్ ఎడి, ఉల్లి ట్రేడర్లు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో జీవించడం చాలా అవసరం : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్



ఎస్‌పిని సత్కరిస్తున్న వివేకానందరెడ్డి

క్రమశిక్షణతో జీవించడం చాలా అవసరమని ఎస్‌పి నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథ్‌ను ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ట్రాఫిక్ క్లబ్, సోషల్ క్లబ్, సైన్స్ క్లబ్ విద్యార్థిని, విద్యార్థులు, స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపల్, జిల్లా మేధావి సమాఖ్య అధ్యక్షులు వివేకానంద రెడ్డి కలిసి సాదరంగా జిల్లాకు ఆహ్వానించారు. శాస్త్రోతంగా వారికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పిని పట్టు వస్త్రాలతో సన్మానించి విద్యార్థులు శ్లోక పఠనం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఎస్‌పి మాట్లాడుతూ ప్రతిక్షణం క్రమశిక్షణతో తమ జీవితాన్ని గడపాలని సూచనలు అందించారు. పాఠ్యాంశాలతో పాటు విషయ పరిజ్ఞానాన్ని, పోలీస్ విధి విధానాలను, కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థులందరికీ ఆశీస్సులు అందించి విద్యార్థులతో పాఠశాల విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ సంధ్యా, రజియా, లక్ష్మీదేవి, జయ చంద్ర, ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

'తల తిరుగుడు'కు అత్యాధునిక వైద్య చికిత్సలు

ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ గణేష్ వల్లంపల్లి

ప్రజాశక్తి- కడప అర్బన్


అత్యాధునిక పరికరాలతో పరీక్షలు చేస్తున్నడాక్టర్ గణేష్

కళ్లు, తల తిరుగుడు వంటి ఆరోగ్య సమస్యలకు అత్యాధునిక వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు జయాదిత్య న్యూరో కేర్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ వల్లంపల్లి గణేష్ తెలిపారు. శుక్రవారం జయాదిత్య న్యూరో కేర్‌లో తల తిరుగుడు కారణాలు, లక్షణాలు, చికిత్స గురించి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో చాలా మందిని పట్టి పీడిస్తున్న సమస్య తల తిరుగడం అన్నారు. సహజంగా కొందరికి తల తిరిగి, వాంతి వచ్చినట్లుగా ఉందని అంటుంటారని తెలిపారు. దీన్నే వైద్య పరిభాషలో వెర్టిగో అంటారన్నానరు. వెర్టిగో అనేది తప్పుడు చలన భావన, తల తిరుగుతున్న భావన లేదా అసమతుల్యత భావన అన్నారు. బాధితులు దీనిని తరచుగా మైకం కమ్మడం, అసమతుల్యత, తలతిరగడం లేదా హిందీలో 'చక్కర్ ఆనా' అంటారని పేర్కొన్నారు. ఇలాంటి వారు తమ తలను కదిలించినప్పుడు ఇది మరింత తీవ్రమవుతుందని తెలిపారు. వెర్టిగో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు అన్నారు. సమస్యతో బాధపడే వారు ఒంటరిగా ఎక్కడికి వెళ్లలేక భయపడుతుంటారని చెప్పారు. 'జయాదిత్య న్యూరోకేర్'లో తమ మార్గదర్శకత్వంలో భారతదేశపు అతిపెద్ద వెర్టిగో, డిజ్జినెస్ క్లినిక్ నెట్‌వర్క్ అయిన 'న్యూరో ఈక్విలిబ్రియం' తో కలిసి పనిచేస్తున్నామని చెప్పారు. వివరాలకు 7995325152లో సంప్రదించాలని కోరారు.


అధ్వానంగా ఉన్న రహదారిని చూపుతున్న సిపిఎం నాయకులు


'చెర్లోపల్లి'పై అధికారుల నిర్లక్ష్యం తగదు : సిపిఎం

ప్రజాశక్తి- కడప అర్బన్

నగరం శివారు ప్రాంతంలో ఉన్న చెర్లోపల్లి లేఅవుట్‌లో సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని, వాటి పరిష్కారానికి అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈనెల 22న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ఆందోళనను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామమోహన్ పిలుపునిచ్చారు. చెర్లోపల్లి లేఅవుట్‌లలో తూర్పు వైపు ఉన్న కాలనీకి రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో పాటు శ్మశానం, విద్యుత్, డ్రెయినేజీ, మంచి నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తమ పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని పేర్కొన్నారు. శుక్రవారం సిపిఎం ప్రతినిధి బృందం చెల్లోపల్లి లేఔట్ ను సందర్శించి సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ప్రధాన రహదారి లేకపోవడం వల్ల ఇంటి నిర్మాణాలు చేపట్టడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. కొంతమంది ప్రజలు అక్కడ ఇంటి నిర్మాణం చేపట్టి నివాసం ఉంటున్నారని, కానీ వారి ఇంట్లోకి వెళ్లేందుకు కూడా దారి లేక అవస్థలు పడుతున్నారని వారన్నారు. చెర్లోపల్లి లేఔట్లో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని అధికారులకువినతి పత్రాలు ఇచ్చినా అధికారులు నిర్లక్ష్యంతో వాయిదాలు వేస్తున్నారని వారన్నారు. కాలనీ ఏర్పడి 17 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. వర్షాకాలంలో ప్రజలు కాలనీలోకి వెళ్లేందుకు ఇబ్బందులు పడకుండా తక్షణమే రహదారి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బి.దస్తగిరిరెడ్డి, నగర కమిటీ సభ్యులు పి.చంద్రారెడ్డి, పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, నరసింహ, బాలసుబ్బయ్య, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు టిసిఎస్ పోటీ పరీక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్



విజేతలతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

పాత కడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం 'స్వీయ ఆధా రిత భారతదేశాన్ని నిర్మించడానికి మీరు చేసే ఐదు పనులు' అనే అంశంపై పోటీ పరీక్ష నిర్వహించారు. జూనియర్ విభాగంలో కావ్య, బాలగ్రమ్మ, మానస, సీనియర్ విభాగంలో మమత, నాగలక్ష్మి, నాగ బిందు విజేతలుగా నిలిచారు. విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. క్విజ్ పోటీలలో వైష్ణవి, వెంకట నాగ హర్షిని, నాగ బిందు, మంజు, హర్షిని విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విశ్వభారతి, ఉపాధ్యాయులు ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన అవసరం : విసి

ప్రజాశక్తి - కడప అర్బన్ : విద్యార్థులు రాజ్యాంగం చదివి అవగాహన చేసుకోవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఆకాంక్షించారు. 75 సంవత్సరాల భారత రాజ్యాంగం సాంకేతిక పదజాలంపై 2 రోజుల జాతీయ సదస్సు ముగింపు సభ శుక్రవారం వైవీయూలోని న్యూ అడ్మినిస్ట్రేషన్ భవనంలోని అన్నమాచార్య సెనేట్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులకు ఎలాంటి రక్షణ కల్పిస్తుందో ఇప్పటికీ చాలామందికి తెలియకపోవడం బాధాకరమన్నారు. రాజ్యాంగాన్ని అవపోసన పట్టేందుకు సరళమైన రీతిలో సాంకేతిక పదజాలాన్ని సమకూర్చి, సదస్సుల ద్వారా చైతన్యం చేస్తున్న కమిషన్ ఫర్ సైంటిఫిక్ అండ్ టెక్నికల్ టెర్మినాలజీని అభినందించారు. సిఎస్‌టిటి. అసిస్టెంట్ డైరెక్టర్లు రావత్, షాజాద్ అహ్మద్ అన్సారీ మాట్లాడుతూ రెండు రోజుల సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్‌ల ప్రసంగాలు సమాచారయుతంగా, ప్రేరణాత్మకంగా ఉన్నాయన్నారు. ద్రవిడ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎంసీ కేశవమూర్తి " లింగ్విస్టిక్స్ డిష్ జంక్షన్ ఇన్ పొలిటికల్ కమ్యూనికేషన్ అనే అంశంపై శాస్త్రీయ ఉపన్యాసం చేశారు.

రాజ్యాంగ హక్కుల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని, పౌరులందరూ సద్వినియోగం చేసుకుని సమాజా హితానికి ఉపయోగించాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ తల్లూరి ప్రసన్న కుమార్ అన్నారు. శుక్రవారం ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియంలో హెచ్‌ఆర్‌పిసిఐ కడప ఉమ్మడి జిల్లాల ఆర్గనైజర్ డేవిడ్ కళ్యాణ్ రాజు ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సంస్కరణల పేరుతో ప్రభుత్వ

విద్యారంగం నిర్వీర్యం

- ఉద్యోగులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం
- యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్
- యుటిఎఫ్ రణభేరి జాతాకు పూలతో స్వాగతం


బద్వేల్ : రణభేరి కార్యక్రమంలో మాట్లాడుతున్న కె.ఎస్.ఎస్.ప్రసాద్

ప్రజాశక్తి - బద్వేలు

సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక, విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ చేపట్టిన రణభేరి రాష్ట్ర వ్యాప్త ప్రచార జాతా శుక్రవారం ఉదయం బద్వేల్‌కు చేరుకుంది. జాతాకు యుటిఎఫ్ నాయకులతో పాటు డివైఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా తదితర ప్రజాసంఘాల నాయకులు సాదర స్వాగతం పలుకుతూ జాతాపై పూల వర్షం కురిపించారు. అనంతరం బద్వేలు పట్టణ శివారులో ఉన్న భాకరాపేట వద్ద నుంచి పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకుని అక్కడ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ తమ ధ్యేయమని, పేద, బడుగు, బలహీన వర్గాల వారికి నాణ్యమైన విద్యను అందజేస్తామని ప్రగల్భాలు పలికి ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పాలన సాగిస్తుందని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేస్తున్నారన్నారు. పాఠశాలల విలీనం పేరుతో వేలాది పాఠశాలలను మూసివేసిన ప్రభుత్వం, వేలాది పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చివేసిందని ఆరోపించారు. ప్రతి ఏటా డిఎస్‌సి నిర్వహిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, ఉన్న బడులను మూసివేస్తున్నదే ఉపాధ్యాయుల నియామకాలు ఎలా చేపడతారని వారు ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో నియమించిన 12వ పిఆర్‌సి కమిషన్ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ రాజీనామా చేసి ఏడాది దాటినా నూతన చైర్మన్‌ను నియమించకపోవడం దుర్మార్గమన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా, జయచంద్రారెడ్డి మాట్లాడుతూ అధికారంలోకొచ్చిన ఆరు నెలల్లోగా ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలన్నింటినీ చెల్లిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం రూ. 7,500 కోట్ల బకాయిలను మాత్రమే చెల్లించిందని, చెల్లించాల్సిన మరో 30 వేల కోట్ల రూపాయల చెల్లింపులపై స్పష్టమైన వైఖరి లేదన్నారు. కూటమి పెద్దలు నాలుగు డిఎలు చెల్లించకపోవడం వెనుక ఆంతర్యం ఏంటన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక వైఖరి, అధికారంలో ఉన్నప్పుడు మరోవైఖరి ఏంటని వారు ప్రశ్నించారు. ఈనెల 25న చలో విజయవాడ కార్యక్రమం చేపట్టి భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, టి.శివ ప్రసాద్, ఎస్.ఎజాస్ అహమ్మద్, డి.రవీంద్రుడు, మురళీ కృష్ణ , జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, వీరదాసరి క్రిస్టఫర్, పి.వి.చంద్రశేఖర్, పాలా శ్రీనివాసుల రెడ్డి, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, గోపవరం మండల అధ్యక్షులు పి.తిరుపాల్ రెడ్డి, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఎస్.కె.మస్తాన్ షరీఫ్, ఎస్.కె.ఆదిల్ పాల్గొన్నారు. **కాశినాయన :** ప్రపంచ బ్యాంకుతో చేసుకొన్న ఒప్పందం సాల్ట్ పథకం వల్ల పాఠశాల ప్రభుత్వ విద్యారంగం బలహీన పడుతుందని, తక్షణం ప్రభుత్వం సాల్టు పథకాన్ని రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) చేపట్టిన రణభేరి రాష్ట్రవ్యాప్త ప్రచార జాత శుక్రవారం మధ్యాహ్నం పోరుమామిళ్ల కు చేరుకుంది. ఈ సందర్భంగా గిరినగర్ వద్ద నుండి యుటిఎఫ్ జాతాకు స్వాగతం పలికి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బైరవ ప్రసాద్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.ఇబ్రహీం, యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షురాలు డి.సుజాతారాణి, జిల్లా కార్యదర్శులు కుర్రా చెన్నయ్య, ఈరి బాల జోజి, డి.రవీంద్రుడు, సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహమ్మద్, మురళీకృష్ణ, సీనియర్ నాయకులు జెడ్.జయరామయ్య, జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కె.ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, ఎ.డి.దేవదత్తం, పోరుమామిళ్ల, కాశినాయన, బి.కోడూరు మండల నాయకులు ఈశ్వరరావు, నాయబ్ రసూల్, ప్రశాంత్, గుర్రప్ప, కొండయ్య, విజయరావు పాల్గొన్నారు. **చాపాడు(మైదుకూరు) :** యుటిఎఫ్ రణభేరి ప్రచార జాతా అంకాలమ్మ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై ఉన్నత పాఠశాల సముదాయం వద్ద యుటిఎఫ్ స్తూపం వద్ద జెండా వందనం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల నాయకులు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మైదుకూరు : అంబేద్కర్ విగ్రహం వద్ద రణభేరిలో యుటిఎఫ్ నాయకులు

అక్రమ నియామకాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లా వ్యాప్తంగా ఆర్‌సిఎం ఎయిడెడ్ పోస్టుల నియామకాలలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, కోట్ల అవినీతి చోటు చేసుకుందని ఈ నియామకాల పై సమగ్ర విచారణ చేసి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం డిఇఒ కార్యాలయంలో విచారణ కమిటీకి ఆధారాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, పిఎస్‌వైఎఫ్ కన్వీనర్ కత్తిఓబులేసు, టి ఆర్‌పిఎస్ నాయకులు జయరాజ్, పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపల్లి.భాస్కర్ మాట్లాడుతూ ఆర్‌సిఎం డయాసిస్ యాజమాన్యం అక్రమణ మార్గంలో రోస్టర్ విధానాన్ని విస్మరించి డబ్బే ప్రధానంగా చూసుకుని విద్యా శాఖ అధికారులతో కుమ్మక్కై పోస్టులు భర్తీ చేశారన్నారు. పోస్టుల భర్తీలో కోట్ల రూపాయలు చేతులు మారాయని తెలిపారు. జాన్సన్, రవిచంద్ర, సురేష్ ప్రధాన సూత్రధారులు అన్నారు. ట్రెజరీని సైతం మోసం చేసి జీతాలు పొందుతున్నారని పేర్కొన్నారు. అక్రమాల పై త్రిసభ్య కమిటీ నిష్పక్షపాతంగా విచారించిబాధ్యుల పై చర్యలు తీసుకుని అర్హత కలిగిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని, ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా విచారణ వేగవంతం చేయాలని కోరారు.

మహిళలు ఆరోగ్యవంతులు కావాలి

ప్రజాశక్తి - అట్లూరు : మహిళలు ఆరోగ్యవంతంగానూ, శక్తిమంతులుగానూ తయారు కావలాని ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ పేర్కొన్నారు. స్థానిక మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ సశక్త్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యక్రమం అక్టోబర్ 2 వరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తారని పేర్కొన్నారు. మహిళలు తమ ఆరోగ్య సమస్యలను తెలుసుకుని సరైన వైద్యం పొంది ఆరోగ్యవంతులు కావాలని ఆకాక్షించారు. అనంతరం మహిళలకు, గర్భిణులకు, పిల్లలకు సంబంధించిన పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. **చింతకొమ్మదిన్నె :** మండలంలోని ఇప్పపెంట 1వ సచివాలయ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్రీయ పోషణ మాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస సూపర్‌వైజర్లు లక్ష్మీదేవి, హిమబిందు తెలిపారు. స్థూలకాయం నివారణకు చక్కెర,నూనె నియోగం తగ్గించాలన్నారు. అనంతరం వారి చేత ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పిపిపి విధానంతో విద్యార్థులకు వైద్య విద్య దూరం

ప్రజాశక్తి - కడప అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలల నిర్వహణ విషయంలో తీసుకుని వస్తున్న పిపిపి మోడల్ పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందని ప్రముఖ వైద్యులు అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఐఎంఎ హాల్లో ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నాగార్జునరెడ్డి అధ్యక్షతన 'పిపిపి విధానం వల్ల లాభమా...నష్టమా' అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉంటే పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెడికల్ సీట్లు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. పిపిపి విధానం తీసుకువస్తే కార్పొరేట్ గ్రూప్స్ నియంత్రణలోకి మెడికల్ కళాశాలలు వెళ్లిపోతాయని తెలిపారు. ఫ్యాకల్టీ, ఫీజు, విద్యార్థుల ఎంపిక వారి చేతుల్లో ఉంటుందని చెప్పారు. ఎవరు ఎక్కువ డబ్బు చెల్లిస్తే వారికే సీట్లు వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మెరిట్ వచ్చిన వారికి సీట్లు తక్కువగా ఉంటాయని తెలిపారు.

చింతకొమ్మదిన్నె : మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరణను వెంటనే ఆపాలని కమలాపురం నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం మెడికల్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థి, యువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు.


రిలే నిరాహారదీక్షలు చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు

ఆర్‌టిపిపి కార్మికుల ఆందోళన ఉధృతం

- ర్యాలీ, నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

ఆర్‌టిపిపిలో కార్మికులు, ఉద్యోగుల ఆందోళన ఉధృతమైంది. ఎపి జెఎసి ఆధ్వర్యంలో ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం ఐదవరోజు వారు రిలే నిరాహారదీక్షలకు ఉపక్రమించారు. ఉదయం జెఎసి నాయకులు ఫౌంటెన్ వద్దనున్న నాయకుల విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఫౌంటెన్ గేటు వద్ద నుంచి మెయిన్ గేటు వరకు కార్మికులు, ఉద్యోగులతో కలిసి జెఎసి నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం శిబిరం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని తెలిపారు. విద్యుత్ ఉద్యోగులకు, పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు సంస్థ పూర్తి వైద్య ఖర్చులు భరించాలని కోరారు. జెఎల్‌ఎం-2లను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. పొరుగు సేవల సిబ్బందిని విద్యుత్ సంస్థలో విలీనం చేసి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని అన్నారు. పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఇంకా పలు డిమాండ్లను పరిష్కరించాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో జెఎసి చైర్మన్ కృష్ణయ్య, కన్వీనర్ రాఘవరెడ్డి, కో- చైర్మన్ శేషారెడ్డి, స్థానిక యూనియన్ల నాయకులు గోపాల్ , కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-చెన్నూరు : పడమటి వీధిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 22 నుంచి నిర్వహించే దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. శుక్రవారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అల్లి శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ 22న రాజరాజేశ్వరి అలంకరణ, 23న బాల త్రిపుర దేవి , 24న అన్నపూర్ణాదేవి , 25న శ్రీ గాయత్రీ దేవి, 26న లలితా దేవి, 27న శనివారం సంతాన లక్ష్మీదేవి, 28న భవాని దేవి , 29న సరస్వతి దేవి , 30న మహిషాసుని మర్దని, 1న బుధవారం గజలక్ష్మి దేవి, 2న గురువారం విజయలక్ష్మి దేవి అలంకరణ గ్రామోత్సవం ఉంటుందని పేర్కొన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి - కడప అర్బన్

కెఎస్‌ఆర్‌ఎం 1985 -89 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం ఉదయం 10 గంటలకు కెఎస్‌ఆర్‌ఎం సిఇ క్యాంపస్ ఆడిటోరియంలో కలవనున్నట్లు విశాఖపట్నం, ఇన్ఫర్మేషన్,పబ్లిక్ రిలేషన్ శాఖ, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ సి.వి.కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్వపు విద్యార్థులు హాజరవుతారని పేర్కొన్నారు.



పౌష్టికాహారం గురించి వివరిస్తున్న జె.గంగావతి

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - ఖాజీపేట

అంగన్వాడీ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ కార్యకర్త జె.గంగావతి సూచించారు. శుక్రవారం కొత్తపేట సెక్టార్‌లో పోషకాహార ఆవశ్యకత గురించి గర్భిణులు, బాలింతలకు వివరించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా కలుగుతుందన్నారు. అంతేకాక పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు ద్వారా ప్రభుత్వం సన్నబియ్యాన్ని అందజేయనుందని ఆమె తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు చేశారు.

అసెంబ్లీకి వెళ్లని జగన్ రాజీనామా చేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

పులివెందుల నియోజకవర్గంలోని సమస్యలపై అసెంబ్లీలో చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లని మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపికి ప్రతిపక్ష పార్టీ హోదా, తనకు ప్రతిపక్ష నాయకుని హోదా ఇవ్వడంతోపాటు అసెంబ్లీలో మాట్లాడేందుకు ఎక్కువసేపు మైకు ఇస్తేనే తాను అసెంబ్లీకి వస్తా లేకుంటే రానని జగన్‌రెడ్డి పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. జగన్ వాదనలో పస లేదన్నారు. జగన్ చేసేవి చిన్నపిల్లల చేష్టలని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ నియమ నిబంధనలు, సంప్రదాయాల ప్రకారం మొత్తం అసెంబ్లీ సభ్యుల సంఖ్యలో 10 శాతం శాసనసభ్యులు ఉన్న పార్టీకే ప్రతిపక్ష పార్టీ హోదా ఇస్తారన్నారు. పార్టీ ఫ్లోర్ లీడర్‌కు ప్రతిపక్ష నాయకుని హోదా ఇస్తారని తులసిరెడ్డి అన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక పులివెందుల రైతులు అల్లాడుతున్నారని తెలిపారు. వేంపల్లె గ్రామ పంచాయతీ సమస్యలు సుడిగుండంలో ఉందన్నారు. జగన్‌రెడ్డి అసెంబ్లీకి వెళ్లకపోవడం బాధ్యతా రాహిత్యం అవుతుందన్నారు. అసెంబ్లీలో ప్రజల, రైతుల సమస్యలపై చర్చించాలని ఒక ఓటర్‌గా తాను కోరుతున్నానని పేర్కొన్నారు.

అసెంబ్లీకి వెళ్లకుంటే.. పులివెందులకు రా..!

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలని, వెళ్లకపోతే పులివెందులకు వచ్చి ఇక్కడ పెండింగ్‌లో ఉన్న పనులు చూడాలని టిడిపి నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఆర్‌టిసి పాత బస్టాండ్ ఆవరణలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుంటే తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి మద్దూరు వెంకటరామిరెడ్డి, పార్టీ నాయకులు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, తుగుట్ల సిద్ధారెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకలు పంపిణీ

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని అలిరెడ్డిపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పలకలు, పెన్నులు, నోటు పుస్తకాలు శుక్రవారం వేంపల్లెకు చెందిన శ్రీమారుతి ఏజెన్సీ నిర్వాహకులు రామాంజనేయులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దాతలు సాయం చేయడం సంతోషకరమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ చెప్పారు. దాతలు ముందుకు వస్తే ప్రభుత్వ పాఠశాలలు కూడా బలోపేతం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, దాతలు, విద్యార్థులు పాల్గొన్నారు.



నీటిలో గంబూజియా చేపలు వదులుతున్న డిఎంహెచ్ఒ నాగరాజు

లార్వా నిర్మూలనకు చేప పిల్లలు విడుదల

ప్రజాశక్తి-ముద్దనూరు : దోమలు వృద్ధి చెందకుండా తగిన చర్యలు చేపట్టినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు సూచించారు. కోడిగాండ్లపల్లి గ్రామంలో శుక్ర వారం డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు, జిల్లా మలేరియా అధికారి మనోరమ పర్యటించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ జ్వరాల నివారణకు గ్రామంలో లార్వా, ఫీవర్స్ సర్వే, మెడికల్ క్యాంపు నిర్వహించామన్నారు. దోమల నివారణకు గ్రామంలో స్ప్రేయింగ్, ఫాగింగ్ చేశామన్నారు. జ్వరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. అందరూ వ్యక్తిగత, పరి సరాల శుభ్రత పాటించాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా లార్వా దశ లోనే నివారించడానికి గ్రామంలో చుట్టు పక్కల నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో గంబూజియా చేప పిల్లలను నీటిలో వదిలామన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు కరిష్మా, శ్రీకాంత్, జిల్లా ఎపడామోలజిస్ట్ ఖాజామోద్దీన్, సహాయ మలేరియా అధికారి వెంకట్‌రెడ్డి, హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్, సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య, రామారావు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన మట్టి మిద్దె

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల : పట్టణంలోని మహేశ్వర నగర్‌లోని శివాలయం వీధిలో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి మట్టి (చౌడు) మిద్దె కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇంట్లో ఉన్న వస్తువులు ఫ్యాన్లు, లైట్లు, కూలర్ పాడైపోయాయని ఇంటి యజ మాని తోట సిద్దయ్య తెలిపారు. నష్టపోయానని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

వాహనదారులూ.. తస్మాత్ జాగ్రత్త..!



సైడ్ కాలువ పక్కనే వర్షానికి పడిన గుంత

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముద్దనూరు నుంచి జమ్మలమడుగు పట్టణంలోకి వచ్చే ప్రధాన రహదారిలో రెండు చోట్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఆ దారిన రాకపోకలు సాగించే వాహనదారులు అప్రమత్తంగా లేకపోతే ప్రమాదాలకు గురికావాల్సిందే. పెన్నా నది వంతెన కంటే ముందు రైస్‌మిల్లు పక్కన ఇటీవల కురిసిన వర్షాలకి సైడ్ కాలువ పక్కలోనే పెద్ద గుంత పడింది. కొందరు వ్యక్తులు గుంతపై ప్రమాదం జరగకుండా కంప వేశారు. గతనెల 1న ముఖ్యమంత్రి చంద్రబాబు జమ్మలమడుగు వస్తున్నారని తెలిసినప్పుడు సభావేదిక కోసం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పనులు చేశారు. వేదికకు వెళ్లేందుకు, రోడ్డు దాటేందుకు వీలుగా ప్రధాన రహదారి కంటే కొంత ఎత్తులో సైడ్ కాలువ ఉంటే దానిని పగుల కొట్టారు. నాటి నుంచి ఇక్కడ ఆ కాలువ అలాగే ఉంది. పత్రికల్లో సమస్యను ప్రస్తావిస్తూ కథనాలు వెలువడగా.. స్పందిన అధికారులు కాలువలో పగిలి పోయిన సిమెంట్ దిమ్మెలు ఎత్తేశారు. పని చేసింది మాత్రం లేదు. ప్రస్తుతం కడ్డీలతో దర్శనమిస్తోంది. ఏమాత్రం ఆదమరిచి వాహనాలు ఆ ప్రదేశంలో కింద పడితే ఇనుప కడ్డీలు గుచ్చుకుంటాయి. ఎలాంటి ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించాలని వాహనదారులు కోరుతున్నారు.



ఇనుప చువ్వలతో దర్శనమిస్తున్న కాలువ

30లోపు పంట నమోదు తప్పనిసరి



ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న జెడి చంద్రానాయక్

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పంట నమోదును ఈనెలాఖరులోపు తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయశాఖ జెడి బి.చంద్ర నాయక్ తెలిపారు. మండలంలోని ఇ.కొత్తపల్లి రైతు సేవా కేంద్రంలో శుక్రవారం ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడి మాట్లాడుతూ రైతులందరూ ఖరీఫ్‌లో సాగు చేసిన ప్రతి పంటనూ నమోదు చేయించుకోవాలని సూచించారు. అధిక వర్షాలు, గాలులకు అరటి పంటకు నష్టం సంభవిస్తే పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పరిహారం అందుతుందని పేర్కొన్నారు. స్థానిక గ్రామ రైతులతో ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు యూరియా కాకుండా ఇతరత్రా అవసరమైన ఎరువులు రైతు సేవా కేంద్రం ఇన్‌ఛార్జికి తెలియజేస్తే వాటిని అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రైతులు యూరియాను పంటకు ఒకేసారి వేయకుండా దశల వారీగా వేయాలని సూచించారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందకుండా ప్రస్తుత అవస రాలకు మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. రాబోవు పంట కాలానికి అన్ని ఎరువులు అవసరం మేరకు అందుబాటులో ఉంచు తామన్నారు. పట్టణంలోని ఎరువుల దుకాణాన్ని పరిశీలించారు. ఎఒ వి.చెన్నారెడ్డి, రైతు సేవా కేంద్రం ఇన్‌ఛార్జి ఇంతియాజ్ పాల్గొన్నారు.

ముద్దనూరు : శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సూచనల మేరకు రైతులు ఎరువులు వాడాలని వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు చంద్ర నాయక్ సూచించారు. మండలంలోని ఎరువుల దుకాణాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పలు రికార్డులు, స్టాక్ వంటివి పరిశీలించారు. కార్యక్రమంలో ఎఒ వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తొండూరు : మండలంలోని మన గ్రోమోర్ సెంటర్‌ను జెడి చంద్ర నాయక్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియాను ఎక్కువ ధరలకు విక్రయించకూడదని, అలా చేస్తే తమకు సమాచారమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎఒ రాజు, వ్యవసాయ సహాయకులు సతీష్‌కుమార్, తొండూరు రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయంలోకి వర్షపునీరు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

కురుస్తున్న వర్షాలకు వేంపల్లి రోడ్డులో ఉన్న విద్యుత్ కార్యాలయం నీట మునిగింది. విద్యుత్ శాఖ ఎస్ఇ రమణ శుక్రవారం విద్యుత్ కార్యాలయాన్ని సందర్శించి, పరిశీలించారు. ఎఇ కార్యాలయం, ఎడి కార్యాలయంలోకి పూర్తిగా నీరు ప్రవేశించింది. నీట మునిగిన ట్రాన్స్‌ఫార్మర్ల, ఇతరత్రా వస్తువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎస్ఇ రమణ స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక అధికారులతో సమా వేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఇ మాట్లాడుతూ వర్షం కారణంగా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్సిపల్ అధికారుల సమన్వయంతో కార్యాలయాల్లోని నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉన్న భవనాలు చాలా పాతవి అయ్యాయని, కొత్త భవనాలకు సివిల్ అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. వర్షాలకు తెలిపోయిన విద్యుత్ వైర్లకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఎడి కిరణ్‌కుమార్, ఎఇలు చంద్రశేఖర్, హరి, జిలాని, సుమంత్, రామకృష్ణ, స్థానిక విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



నీరు చేరిన విద్యుత్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న ఎస్ఇ రమణ

వెటర్నరీ కాలేజీలో ప్రారంభమైన అడ్మిషన్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

గోపవరంలో ఉన్న శ్రీవెంకటేశ్వర పశు వైద్యకళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి శుక్రవారం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల అసోసియేట్ డీన్, డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ఏపీ ఎంసెట్ ద్వారా వెటర్నరీ విశ్వవిద్యాలయం జరిపిన మొదటి కౌన్సెలింగ్‌లో ప్రొద్దుటూరు పశు వైద్య కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థుల సర్టిఫికెట్లు తనిఖీ చేసి కళాశాల అడ్మిషన్ బృందం వారందరినీ అడ్మిట్ చేసుకున్నామని వివరించారు. కార్యాక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఇందిర, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ ఊర్మిళ, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ శ్రావణి ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

వంకలో పడిన పాల వ్యాన్.. కాపాడిన జాలర్లు

జమ్మలమడుగు రూరల్ (పెద్దముడియం) : పెద్దముడియం మండలంలోని చిన్నముడియం పాలూరు మధ్యన ఉన్న వంతెనలో పాల వ్యాన్ అదుపుతప్పి పడిపోయింది. అక్కడే ఉన్న జాలర్లు వెంటనే అందులో ఉన్న బాపతి హనుమంతరెడ్డిని కాపాడారు. పాలవ్యాన్‌ను కూడా తాళ్ల సాయంతో ఒడ్డుకు చేర్చారు. పెద్దముడియం ఎస్ఐ సుబ్బారావు మాట్లాడుతూ బి.హనుమంతరెడ్డి మైలవరం మండలం నవాబుపేటకు చెందిన వ్యక్తి, ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పాల సేకరణకు వస్తూంటారని తెలిపారు. ఆ క్రమంలో శుక్రవారం ఖాళీ వ్యాన్‌తో వచ్చారన్నారు. ఆ సమయంలో కానిస్టేబుల్ రామాంజనేయులు వారిని కాపాడడంలో సహకరించారు.

ఎస్ఆర్ఐటి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : లింగాపురం వద్దనున్న ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం చెన్నైకి చెందిన ప్రముఖ కంపెనీ టీవిఎస్ బ్రేక్స్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ వారు గ్రాడ్యుయేట్ ట్రైన్ ఇంజినీర్ ఉద్యోగాలకు ఫైనల్ ఇయర్ ఇసిఇ అండ్ ఇఇఇ విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో ఈఈఈ 28 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. వీరికి ఏడాదికి రూ.మూడు లక్షల వేతనం ఉంటుందని టిపిఓ సునీల్ తెలిపారు.

రోడ్డు గుంతలకు మరమ్మతులు చేయాలి

ప్రొద్దుటూరు : పట్టణంలోని మైదుకూరు రోడ్డు, ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులోని గుంతలకు మరమ్మతులు చేయాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సభ్యులు కోరారు. ఆ మేరకు శుక్రవారం ఆర్అండ్‌బి ఇఇ ఆంజ నేయులుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇన్‌ఛార్జి అయూబ్ ఖాన్, ఎంపిజె జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, పట్టణ ప్రధాన కార్యదర్శి రఫీ, సభ్యులు ఎస్పీ ముక్తియార్ పాల్గొన్నారు.



క్లినిక్‌ను సీజ్ చేసిన అధికారులు

నిబంధనలు పాటించని ప్రయివేట్ క్లినిక్‌లు సీజ్

ప్రజాశక్తి - దువ్వూరు

దువ్వూరులో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న నాలుగు ప్రయివేట్ క్లినిక్‌లను అధికారులు సీజ్ చేశారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ వి.మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం అధికారులు ప్రయివేట్ క్లినిక్‌లను తనిఖీ చేశారు. ఇందులో పరిమితికి మించి రోగులకు వైద్యం అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వారు వాడిన యాంటిబయాటిక్స్, సెలైన్ బాటిల్స్ తోపాటు, వినియోగించిన వైద్య సామగ్రిని కనుగొన్నారు. సరైన అర్హతలు, అనుమతులు లేకుండా ఇలాంటి వైద్యం చేయడం రోగుల ఆరోగ్యానికి ప్రమాదకరమని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ పి.రాజ గోపాల్, సూపర్‌వైజర్లు ఎం.శివగంగరాజు, డి.వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే క్లినిక్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

ఆరోగ్య సంరక్షణకు మొక్కలు దోహదపడుతాయి

ప్రజాశక్తి - వేంపల్లె

ఆరోగ్య సంరక్షణకు మొక్కలు ఎంతో దోహదపడుతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టెర్రస్ గార్డెనింగ్ మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పర్యావరణానికి హాని లేకుండా ఉండేందుకు మొక్కలు చాలా ఉపయోగపడుతాయన్నారు. అనంతరం కడప ఎస్‌కెఆర్ డిగ్రీ కళాశాల లెక్చరర్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఇంటి ఆవరణలోని సమీప ప్రాంతాల్లో మొక్కలు నాటడం వలన చాలా ప్రయోజనాలున్నాయని వివరించారు. కాలు ష్యాన్ని నివారించవచ్చు అన్నారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్, డాక్టర్ సి.మల్లే శ్వరమ్మ, డాక్టర్ నాగలక్ష్మిదేవి, పిఇటి తేజేంద్ర, వినోద్, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

ఎర్రగుంట్ల : విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని సీఐ విశ్వనాథరెడ్డి సూచించారు. మండలంలోని పొట్లదుర్తి జడ్‌పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బాగా చదువుకోవడం వల్ల సమాజంలో ఉన్నతస్థాయికి వెళతారని తెలిపారు. చెడు వ్యసనాల జోలికి వెళ్లి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. అత్యవసర సమయంలో 112 నంబర్ డయల్ చేస్తే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, అంబులెన్స్ వంటి సేవలు అందుతాయన్నారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడుపరాదని సూచించారు. ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ గురించి వివరించారు. ట్రాఫిక్, సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ నాగమురళి, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బినామీలకు దోచి పెట్టాలని చూస్తున్న చంద్రబాబు

పులివెందుల టౌన్ : పిపిపి పేరుతో మెడికల్ కాలేజీలను ప్రయివేట్ వ్యక్తులకు అప్పగి స్తున్నారని, తన బినామీలకు దోచిపెట్టాలని సిఎం చంద్రబాబు చూస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం వైసిపి యువత విద్యార్థి విభాగాలు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. పులివెందుల మెడికల్ కళాశాల ప్రాంగణంలో జిల్లా యువజన, విద్యార్థి, సోషల్ మీడియా, వాలంటీర్ విభాగాలు, అనుబంధ విభాగాలు నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహ న్‌రెడ్డి హయాంలో 17 మెడికల్ కాలేజీలకు రూ.8500 కోట్లు కేటాయించారన్నారు. ఇప్పటికే ఐదు కాలేజీలు పూర్తయి ప్రారంభించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవు తున్నా ఒక్క ఇటుక కూడా పేర్చకుండా పబ్బం గడుపుతూ.. చేసేది ఏమీ లేక గత ప్రభుత్వంలో కట్టించిన మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైసిపి కన్వీనర్ హాల్ గంగాధర్‌రెడ్డి, అంబకపల్లి నారా యణస్వామి, హఫీజ్, పార్నపల్లి కిషోర్, దాసరి చంద్రమౌళి, మైనార్టీ విభాగం అధ్య క్షుడు ముల్లా బషీర్, మైనార్టీ నాయకులు నూరుల్లా, సోపాల వీర, వీరారెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు జస్వంత్ నాని, రామ్‌లక్ష్మణ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడి యా అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.